Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, జూన్ 24, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## లక్ష టన్నుల బాస్మతి రవాణా బంద్




పశ్చిమాసియా యుద్ధవాతావరణం నేపథ్యంలో బియ్యం ఎగుమతి దేశాలకు ఇబ్బంది ఏర్పడుతోంది. తాజా పరిణామాలతో భారతదేశపు ప్రత్యేక రకం బాస్మతి బియ్యం ఎగముతులు నిలిచిపొయ్యాయి. దాదాపు లక్ష టన్నుల వరకూ బాస్మతి బియ్యం రవాణా నౌకాశ్రయాలలో నిలిచిపోయింది. ఇండియా నుంచి ఇరాన్‌కు వెళ్లాల్సిన బాస్మతి బియ్యాన్ని భారత్‌లోని రేవు పట్టణాలలోనే నిలిపివేశారు. ప్రస్తుత ఘర్షణల దశలో సరుకు రవాణా ప్రమాదకరం అయింది. అందుకే దీనిని ముందుగానే నిలిపివేయాల్సి వచ్చినట్లు ఆలిండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ సోమవారం ఓ ప్రకటనలోఓ తెలిపింది.

# అమెరికాపై ఇరాన్ ప్రతీకార దాడి..

### ఖతార్, ఇరాక్‌లోని స్థావరాలపై క్షిపణుల వర్షం

- అగ్రరాజ్యంపై ఆపరేషన్ 'బెషారత్ ఫతాహ్'
- ఇరాన్ దాడులను తిప్పికొట్టామన్న ఖతార్
- సిరియాలో బేస్‌పై ఇరాన్ అనుకూలుర దాడి!



టెహ్రాన్: తమ అణు కేంద్రాల మీద అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ సోమవారం ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్, ఇరాక్‌లోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపించింది. అగ్రరాజ్యం దురాక్రమణకు వ్యతిరేకంగా ఆపరేషన్ 'బెషారత్ ఫతాహ్'ను ప్రారంభించినట్టు ప్రకటించింది.

2లో



# బనకచర్ల'పై చట్టపరంగా, న్యాయపరంగా పోరాటం

### తెలంగాణ రైజింగ్ పాలసీ డాక్యుమెంట్ రూపకల్పనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం

- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ
- నాలెడ్జ్ పార్ట్‌నర్లుగా నీతి అయోగ్, ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్
- విజన్ రూపకల్పనలో అన్ని ప్రభుత్వ శాఖలకు భాగస్వామ్యం
- మంత్రివర్గ భేటీ వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం, వాకిటి

హైదరాబాద్: 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ' డాక్యుమెంట్‌ను రూపొందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించాలని నిర్ణయించింది. ఈ మేరకు విజన్ రూపకల్పన, ప్రణాళికల తయారీకి వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు, నిపుణులతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయనుంది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అభివృద్ధి

2లో

# హామీలు తీర్చకుంటే తిరుగుబాటే: హరీశ్

- సన్నాలకు బోనస్ బంద్.. ఇందిరమ్మ జాతీయ భరోసా బంద్
- యువవికాసం అమలు కాకముందే బంద్
- కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్నీ బంద్



హైదరాబాద్, 'ఆత్మశుద్ధిలేని యాచార మదియేల.. భాండశుద్ధి లేని పాకమేల? అన్నట్టుంది కాంగ్రెస్ పరిస్థితి' అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సన్నాలకు బోనస్ బంద్, ఇందిరమ్మ జాతీయ భరోసా బంద్, రాజీవ్ యువ వికాసం అమలుకాకముందే బంద్.. ఇలా చెప్పుకుంటూపోతే.. కాంగ్రెస్ పాలనలో అన్నీ బంద్ పెట్టారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సర్కారు అమలుచేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించిందని సోమవారం ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రజలను నమ్మించడం, నయవంచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో

2లో

# కాళేశ్వరంపై కమిషన్‌కు నివేదిక

- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు
- ఈనెల 30లోగా కమిషన్‌కు
- అప్పటి మంత్రివర్గం మినిట్స్‌తో రిపోర్టు
- అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలు
- ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగానికి ఆమోదం
- నూతన క్రీడా పాలసీకి ఆమోదముద్ర



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై పిసి ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్ చర్చించింది. ఈ నేపథ్యంలోనే కాళేశ్వరం కమిషన్ విచారణ విషయంలో తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పిసి ఘోష్ కమిషన్‌కు గత బిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రివర్గ మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదికను ఈ నెల 30వ తేదీ లోగా కమిషన్‌కు అందివ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ సుమారుగా 5 గం టల పాటు జరిగింది. రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం పై దృష్టి సారిస్తూ పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ భేటీలో భాగంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు చేయాలని, అలాగే నేడు రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవాలు జరపాలని నిర్ణయించింది. నేడు సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమం నిర్వంచాలని మంత్రివర్గం తీర్మానిం చింది. ఈ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని నిర్ణయం తీసుకుంది. క్రీడా లోకం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న నూతన స్పోర్ట్ పాలసీకి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మంత్రివర్గ విస్తరణ తర్వాత జరుగుతున్న తొలి కేబినెట్ సమావేశం ఇదే కాగా, ముగ్గురు కొత్త మంత్రులు వివేక్, శ్రీహరి, లక్ష్మణ్‌లు తొలిసారిగా ఈ సమావేశానికి

2లో

# స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పాలన

- స్వర్ణాంధప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పాలన
- మూడు రాజధానుల పేరుతో జగన్ వంచన
- రాజధాని లేకుండా చేసిన ఘనత వైకాపాది
- జగన్ దెబ్బకు పారిపోయిన పారిశ్రామిక వేత్తలు
- సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో చంద్రబాబు

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం అమరావతి సచివాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.

2లో



# అమెరికాపై ఇరాన్ ప్రతీకార దాడి..

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు ఇరాక్‌లోని అయిన్ అల్ అసద్ బేస్‌పైనా ఇరాన్ రాకెట్లు ప్రయోగించింది. అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ప్రతిష్ఠంభన నేపథ్యంలో ఈ దాడులు ప్రమాదకరమైన మలుపుగా నిపుణులు భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. ఈ యుద్ధం పశ్చిమాసియా అంతటా విస్తరించే అవకాశం ఉన్నదని ఆందోళన చెందుతున్నారు. ఆదివారం తెల్లవారు జామున తమ అణు కేంద్రాలపై అమెరికా దాడి చేసిన వెంటనే దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ప్రకటించింది. అందులో భాగంగానే అమెరికా సైనిక స్థావరంపై క్షిపణి దాడికి పాల్పడింది. అయితే ఇది మొదటి దాడి మాత్రమేనని ఇరాన్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. తమ అణుకేంద్రాలపై దాడికి అమెరికా ఎన్ని బాంబులను ఉపయోగించిందో తాము కూడా తమ ప్రతీకార దాడిలో అదే సంఖ్యలో బాంబులను ఉపయోగించామని ఇరాన్ జాతీయ భద్రతా మండలి తెలిపింది. ఇదిలా ఉండగా, ఇరాన్ ప్రతీకార చర్యల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితిని పర్యవేక్షించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెంటనే సిట్యుయేషన్ రూమ్‌కు చేరుకున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. ఆయనతోపాటు రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, సైనిక దళాల ముఖ్యుల చైర్మన్ జనరల్ డాన్ కెయిన్ కూడా ఉన్నట్టు తెలిపాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మాస్కోలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలుసుకున్న అనంతరం ఈ దాడులు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ప్రాణ నష్టం జరగలేదు: ఖతార్**

తమ భూభాగంపై ఇరాన్ జరిపిన దాడిని ఖతార్ ఖండించింది. ఈ దాడి తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఇరాన్ జరిపిన దాడుల్లో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను విజయవంతంగా తప్పి కొట్టామని, తమ గగనతల రక్షణ వ్యవస్థ పటిష్ఠంగా ఉన్నదని ఖతార్ విదేశాంగ శాఖ ప్రతినిధి మాజెద్ అల్ అన్సారీ పేర్కొన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ చర్చలు ప్రారంభమయ్యే విధంగా తాము దౌత్యపరంగా తీవ్ర ప్రయత్నాలు చేయనున్నట్టు వెల్లడించారు. అయితే ఈ దాడులపై ఇరాన్ ముందుగానే ఖతార్‌ను హెచ్చరించినట్టు న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెలిపింది. సిరియాలోని హసకా ప్రావిన్సులో ఉన్న అమెరికా సైనిక స్థావరంపై కూడా దాడి జరిగినట్లు మెహర్ న్యూస్ సోమవారం వెల్లడించింది. ఇరాన్ అనుకూల గ్రూపులు ఈ దాడికి పాల్పడి ఉండవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనిపై అమెరికా నుంచి ఎటువంటి ధ్రువీకరణ రాలేదు. అలాగే ఇరాన్ కూడా ఈ దాడికి సంబంధించి ఎటువంటి ప్రకటన చేయలేదు. ఈ దాడి నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను అమెరికా కట్టుదిట్టం చేసింది. అమెరికా భద్రతా దళాలు కూడా అప్రమత్తమయ్యాయి. ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడి చేసిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఖతార్‌లోని అమెరికా బేస్‌పై ఇరాన్ దాడి నేపథ్యంలో గల్ఫ్ దేశాలు తమ గగనతలాల్ని మూసివేశాయి. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు తమ గగనతలాల్ని మూసివేస్తున్నట్టు ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఇరాక్ ప్రకటించాయి. కాగా, ఇరాన్ దాడుల నేపథ్యంలో ఇండియా–ఖతార్ వెళ్లే రెండు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇండిగో, ఎయిరిండియా ఈ సర్వీసులను నడుపుతున్నాయి. అమెరికా బేస్‌లపై ఇరాన్ దాడుల నేపథ్యంలో ఖతార్‌లోని భారత పౌరులకు ఇండియన్ ఎంబసీ అడ్వైజరీ జారీచేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండగని, ఇండ్లకే పరిమితం కావాలని సూచించింది. స్థానిక వార్తలను ఫాలో అవ్వాలని, ఖతార్ అధికారులు ఇచ్చే సూచనలను పాటించాలని కోరింది.

# బీజేపీని ఢీకొనే దమ్ము మా పార్టీకి మాత్రమే ఉంది: షర్మిల

కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమె ఆరోపించారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న అనంతరం, ఈ మేరకు తన అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రశ్నించే ధైర్యం కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల పేర్కొన్నారు. "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా వైఫల్యం చెందింది. ప్రభుత్వ అసమర్థత పాలనపై గొంతు ఎత్తే ధైర్యం ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉంది" అని ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. కేంద్రంలోని బీజేపీని ఎదుర్కొనే సత్తా కూడా కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆమె వ్యాఖ్యానించారు. విభజన హామీల అమలు, రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం వంటి కీలక అంశాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతాయని షర్మిల అన్నారు. "విభజన హామీలు నెరవేరాలన్నా, రాజధాని కట్టాలన్నా, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుంది" అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆమె దిశానిర్దేశం చేశారు.

## హామీలు తీర్చకుంటే తిరుగుబాటే: హరీశ్

(మొదటి పేజీ తరువాయి)

గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పారని, కానీ, గొర్రెల పంపిణీ దేవుడెరుగు, కట్టిన డీడీ పైసలు కూడా వాపస్ ఇవ్వలేని దుస్థితి నెలకొన్నదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు విని విసిగిపోయిన యాదవ, కురుమ సోదరులు.. గాంధీభవన్‌కు గొర్రెలు తోలుకొచ్చి.. నిరసన తెలియజేశారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఏకమై.. గాంధీభవన్‌కు పోటెత్తకముందే కాంగ్రెస్ సర్కార్ కండ్లు తెరువాలని హితవు పలికారు. చెప్పిన గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు ఇకనైనా అమలుచేయకుంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మేడిగడ్డకు ఒక నీతి, సుంకిశాలకు ఇంకో నీతా? అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డకు చిన్న మరమ్మతులు చేసి, గోదావరి నీళ్లను లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా.. బీఆర్ఎస్‌ను బద్నాం చేయాలనే సింగిల్ పాయింట్ ఎజెండాతో ముందుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. సుంకిశాల విషయంలో మాత్రం తమ లోపాలు ఎక్కడా బయటపడుతాయోనని, గుట్టుచప్పుడు కాకుండా రిపేర్లు మొదలుపెట్టిందని పేర్కొన్నారు. 'సుంకిశాల మీద.. ఎక్స్‌పర్ట్ కమిటీ ఎట్కంక్వైయిరీ.. విజిలెన్స్ కమిషన్ విచారణ.. జ్యుడీషియల్ కమిషన్.. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు.. ఇలాంటివేమీ లేకుండానే, గుట్టుచప్పుడు కాకుండా, రిపేర్ చేయిస్తారు' అని విమర్శించారు. కానీ, అదే మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే అన్నీ కమిటీలు ఉంటాయని దుయ్యబట్టారు. ఎన్‌డీఎస్‌ఏతోపాటు ఎక్స్‌పర్ట్ కమిటీ, రిటైర్డ్ ఇంజినీర్స్ అసోసియేషన్ వంటి వివిధ సంస్థలు.. కుంగిన పిల్లర్లను రిపేర్ చేయాలని అభ్యర్థించినా, నిర్మాణ కంపెనీ రిపేర్ చేయడానికి సిద్ధం అని చెప్పినా కూడా కేవలం రాజకీయ స్వార్థంతో తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టడం, కాంగ్రెస్ మార్కు 'ప్రజా వ్యతిరేక–ప్రతిపక్ష వేధింపు' పాలనకు నిదర్శనమని మండిపడ్డారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పాలన

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెబుతున్న బనకచర్ల ప్రాజెక్టు ప్రస్తావన తెచ్చారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ ఇబ్బంది లేదని అన్నారు. "గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు ఇబ్బంది ఉండదు. తెలుగు రాష్ట్రాలు బాగుపడాలంటే గోదావరి నీళ్లను రెండు రాష్ట్రాలు వాడుకోవాలి. 3000 టీఎంసీలు నీళ్లు వృథాగా సముద్రంలోకి పోతున్నాయి. ఇందులో కొంత మొత్తం వాడుకున్నా... తెలుగు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. ఇక, రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి రాజకీయ పాలన (పొలిటికల్ గవర్నెన్స్)తోనే సాధ్యమవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో, ఒక కుటుంబంలా కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. యోగా దినోత్సవ స్ఫూర్తితో ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దామని, 2029, 2047 సంవత్సరాలను ఉమ్మడి లక్ష్యాలుగా నిర్దేశించుకోవాలని సూచించారు.

**ఏడాది పాలన - ప్రజల ఆకాంక్షలే లక్ష్యం**

ప్రజలు తమపై ఉంచిన నమ్మకంతోనే కూటమి ప్రభుత్వం 94 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించిందని చంద్రబాబు అన్నారు. వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తుచేశారు. "డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నాం. కేంద్రం సహకారం లేకుంటే ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితి ఉండేది. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుతామని, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు మాటిచ్చాం. ఏడాదిలోనే అన్నీ చేశామని మేం చెప్పడం లేదు. కానీ ఊహించిన దానికంటే ఎక్కువే చేశాం" అని ముఖ్యమంత్రి వివరించారు. తాను క్లిష్టమైన సమయంలో నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని, గతంలో 1995, 2014లలో కూడా ఆర్థిక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని గుర్తు చేశారు.

**గత పాలనపై విమర్శలు - రాష్ట్ర పునర్నిర్మాణం**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని ముఖ్యమంత్రి విమర్శించారు. "గత ప్రభుత్వం చేసిన విధ్వంసం వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడిదారులు వెళ్లిపోయారు. పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పోయింది. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు. శాంతిభద్రతలు దెబ్బతీశారు. మూడు రాజధానులంటూ ఐదేళ్లు మూడు ముక్కలాట ఆడారు" అని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన ఉందా అనే అనుమానం కలిగించారని, రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని అన్నారు. సంపద సృష్టించకుండా అప్పులు తెచ్చి సంక్షేమం అమలు చేస్తామంటే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. సంక్షేమం, సాధికారత, పెట్టుబడుల సాధన, సంపద సృష్టి, ఆదాయం పెంచడం అనే నాలుగింటినీ సమానంగా తీసుకెళ్తేనే ఆర్థిక వ్యవస్థ మనుగడ సాధిస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# గుజరాత్‌లో బీజేపీకి బిగ్ షాక్

న్యూఢిల్లీ/అహ్మదాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) బీజేపీకి గట్టి షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా, ఒక స్థానంలో అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆప్ పార్టీ ఘన విజయం సాధించింది. మరో స్థానంలో అధికార బీజేపీ నెగ్గింది. లూధియానా వెస్ట్(పంజాబ్), కాళీగంజ్(పశ్చిమ బెంగాల్), కాడీ, విసావదర్(గుజరాత్), నీలంబూర్(కేరళ) శాసనసభ స్థానాలకు ఈనెల 19న ఉప ఎన్నికలు జరిగాయి. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. విసావదర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి గోపాల్ ఇటాలియా ఘన విజయం సొంతం చేసుకున్నారు. బీజేపీ అభ్యర్థి కిరీట్ పటేల్‌పై 17 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గోపాల్ ఇటాలియాకు 75,942 ఓట్లు రాగా, కిరీట్ పటేల్‌కు 58,000 ఓట్లు వచ్చాయి. గత ఎన్నికల్లో విసావదర్ నుంచి గెలుపొందిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే భయానీ భూపేంద్రభాయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీంతో ఉపఎన్నిక అనివార్యమైంది. తమ సిట్టింగ్ స్థానాన్ని ఆప్ నిలబెట్టుకుంది. కాడీ ఎస్సీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ స్థానంలో బీజేపీ అభ్యర్థి రాజేంద్ర చావ్డా 39,000 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే కర్సాన్ సోలంకీ మృతిచెందడంతో ఉప ఎన్నిక జరిగింది. పంజాబ్‌లోని లూధియానా వెస్ట్‌లోనూ ఆప్ మళ్లీ గెలిచింది.

# కాళేశ్వరంపై కమిషన్‌కు నివేదిక

హాజరయ్యారు. కీలక అంశాలపై కేబినెట్ భేటీ 5 గంటల పాటు సుదీర్ఘంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుతోపాటు పలు అంశాలపై మంత్రి మండలి సుదీర్ఘంగా చర్చించింది. తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఎపి తలపెట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ ను వ్యతిరేకించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. చట్టపరంగా, న్యాయపరంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాలని, అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని కేబినెట్ తీర్మానించింది. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్న అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల అధికారుల హై లెవల్ కమిటీ సమావేశంలో చర్చించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులతో పాటు రీజనల్ రింగ్ రోడ్డుకు సంబంధించి చౌటుప్పల్ టు సంగారెడ్డి వరకు దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్ అండ్ బి విభాగం తయారు చేసిన మూడు ప్రతిపాదనలను ఈ సందర్భంగా కేబినెట్ పరిశీలించి చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలో మీటర్ల పొడవు ఉండే అలైన్‌మెంట్ కు కేబినెట్ తుది ఆమోదం తెలిపింది. దీంతోపాటు తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ డాక్యుమెం ట్ రూపొందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సంగారెడ్డి జిల్లాలో రెండు కొత్త మున్సిపాలిటీలతో పాటు పరిపాలన సంస్కరణల్లో భాగంగా ఇకపై ప్రతి మూడు నెలలకోసారి కేబినెట్ మీటింగ్‌ను స్టేటస్ రిపోర్ట్ మీటింగ్ గా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ మూడు నెలల ప్రత్యేక భేటీకి మంత్రివర్గం తో పాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొనాలని మంత్రివర్గం నిర్ణయించింది.

# బనకచర్ల'పై చట్టపరంగా, న్యాయపరంగా పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

చేయడానికి అవసరమైన ప్రణాళికలు ఈ విజన్ డాక్యుమెంట్‌లో ఉండనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3.40 గంటల నుంచి రాత్రి 9.20 గంటల వరకు సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర కేబినెట్.. పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహిళలు, రైతులు, యువత సంక్షేమానికి ప్రాధాన్యం విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని శాఖలు, అన్ని విభాగాలు భాగస్వామ్యం పంచుకునేలా చూడాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆశిస్తున్న వృద్ధి లక్ష్యంగా ఎంచుకునే కార్యక్రమాలు, చేపట్టాల్సిన కార్యాచరణను విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరుస్తారు. విజన్ డాక్యుమెంట్ తయారీకి నీతి అయోగ్‌తో పాటు, ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ వంటి సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి నాలెడ్జ్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. కేంద్రం ప్రకటించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో సుస్థిర సమ్మిళిత అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక సదుపాయాల వృద్ధితో పాటు మహిళలు, రైతులు, యువకుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పదో వంతు సంపదను అందించే రాష్ట్రంగా తెలంగాణ వృద్ధి సాధించాలనే భారీ లక్ష్యంతో ఈ విజన్‌కు రూపకల్పన చేయాలని అధికారులకు కేబినెట్ దిశా నిర్దేశం చేసింది.



**రైతుల సమక్షంలో సంబరాలు**

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వానాకాలం పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను విజయవంతంగా, రికార్డు వేగంతో అందించింది. సీఎం రేవంత్‌రెడ్డి రైతు నేస్తం కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసింది. మిగిలిన రూ.400 కోట్లను మంగళవారం జమ చేయనుంది. కోటీ 49 లక్షల ఎకరాలకు ఈ సాయాన్ని పంపిణీ చేసింది. అతి తక్కువ వ్యవధిలో రాష్ట్రంలోని దాదాపు 71 లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందించింది. ఈ ఘనత సాధించిన శుభ సందర్భాన్ని రైతుల సమక్షంలోనే ఉత్సవంగా జరుపుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. సీఎం రేవంత్‌తో పాటు మంత్రివర్గం ఈ కార్యక్రమంలో పాల్గొననుంది. ఇక అన్ని జిల్లాల్లో రైతు వేదికలతో పాటు మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు, సంబరాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సంబరాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆదేశించింది.

**ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం**

రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ 9న ఈ విగ్రహాలను ఆవిష్కరించనున్నారు. హైదరాబాద్ చుట్టూ నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ ప్రతిపాదనలకు కేబినెట్ తుది ఆమోదం తెలిపింది. అంతకుముందు ఆర్ అండ్ బీ విభాగం తయారు చేసిన 3 ప్రతిపాదనలను పరిశీలించింది. అనంతరం చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కి.మీ.ల పొడవు ఉండే ఈ అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఏపీ తలపెట్టిన గోదావరి – బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చట్టపరంగా, న్యాయపరంగా అడ్డుకునేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని కేబినెట్ తీర్మానించింది. ఒక చుక్క గోదావరి జలాలను కూడా నష్టపోకుండా చిత్తశుద్ధితో పోరాడాలని నిర్ణయించింది. 2016లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో 400 టీఎంసీల గోదావరి జలాలను తరలించాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదించగా, దాని ఆధారంగానే బనకచర్ల ప్రాజెక్టును ఏపీ రూపొందించిందని మంత్రివర్గం పేర్కొంది. ఈ విషయాన్ని మరిచిపోయిన బీఆర్ఎస్ నేతలు తమ ప్రభుత్వంపై అబద్ధాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారంటూ ధ్వజమెత్తింది. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలను వివరించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను సిద్ధంచేసేందుకు జూలై మొదటి వారంలో సీఎల్పీ సమావేశం నిర్వహించనుంది. ప్రాజెక్టుపై పూర్తి వివరాలతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని నిర్ణయించింది.

## విభజన వివాదాలపై మళ్లీ చర్చలు

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాల్లో ఇంకా అపరిష్కృతంగా ఉండిపోయిన అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల అధికారుల కమిటీల ఆధ్వర్యంలో మళ్లీ సమావేశాలను పునరుద్ధరించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీకి లేఖ రాయనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా తెలియజేయాలనుకున్నా, సమాచారం ఇవ్వాలనుకున్నా ఈ నెల 30 లోగా ఇవ్వాలని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ రాసిన లేఖపై మంత్రివర్గం చర్చించింది. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న సమాచారాన్ని గడువులోగా కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించింది. సీఎస్ ఆధ్వర్యంలో సీనియర్ అధికారులకు ఈ బాధ్యత అప్పగించింది. మంత్రివర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలకు మేరకే బరాజ్‌లను నిర్మించినట్టు కమిషన్ ఎదుట విచారణకు హాజరైన సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్, ఈటల రాజేందర్ వాంగ్మూలం ఇచ్చారు. నాటి మంత్రి హరీశ్ అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బరాజ్‌ల నిర్మాణంపై నిపుణుల కమిటీ సిఫారసులను ఆమోదించిన తర్వాతే మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని ఈటల, హరీశ్‌రావు కమిషన్‌కు వివరించారు.





# ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం

సికింద్రాబాద్, జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): జూలై 13 న జరిగే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర ఉత్సవ ఆహ్వానానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సోమవారం సచివాలయంలో కలిసి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇంఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య కమిషనర్ వెంకట్రావు మహంకాళి ఉజ్జయిని మహంకాళి ఆలయ ఈవో మనోహర్ రెడ్డి లు. ఆహ్వాన పత్రాన్ని అందజేసి జరిపే పూజ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆలయ వేద పండితులు రామతీర్థశర్మ, ప్రవీణ్ శర్మ వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.




## యోగా చేయడం వలన మానసిక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి పెరుగుతుంది

### – శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ ప్రశాంతి కిరణ్

హైదరాబాద్ 23 జూన్ (వాయిస్ టుడే ): ప్రతిరోజు యోగా చేయ దం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుందని కొంపెల్లి అమీర్‌పేట 1 బ్రాంచ్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంతి కిరణ్ తెలిపారు. జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం. సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల అమీర్‌పేట బ్రాంచ్ ప్రిన్సిపాల్ ప్రశాంతి కిరణ్ విద్యార్థులందరికి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఆరోగ్యం. మెరుగవు తుందని, ఏకాగ్రత పెరుగుతుందని, జ్ఞాపకశక్తి మెరుగై మెదడు చురుగ్గా పనిచేస్తుందని. తెలియజేసారు. విద్యార్థులకు విద్యతో పాటు యోగా ఆసనా లపై శిక్షణ ఇవ్వడం శ్రీచైతన్య పాఠశాల యొక్క విశిష్టతను తెలియజేస్తు న్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట జోన్ ఎ.జి. ఎం(SRK) ఎస్ ఆర్ కె , ఆర్. ఐ అనిత. పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి.. కిరణ్ డీన్ శ్రీకాంత్ గౌడ్ , జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ మురళీ కృష్ణ , ప్రైమరీ ఇంఛార్జ్ సరిత , యోగా ఇంఛార్జ్ చంద్ర మోహన్ , P.E.T పి ఈ టి. సుమంత్. సి. ఇంఛార్జ్ కళ్యాణి పాల్గొన్నారు.



## బీరప్ప గడ్డ రేషన్ షాప్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారు చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ, బీరప్ప ఆలయం ఎదురుగా ఉన్న జాతీయ ఉత్పత్తి పౌరసరఫరాల పంపిణీ కేంద్రం షాప్ నంబర్ 3302007 షాప్ ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే సన్నబియ్యం సక్రమంగా సరఫరా చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని తెలుసుకున్నారు. రేషన్ షాప్ లో ఉన్న సన్న బియ్యాన్ని పరిశీలించారు.రేషన్ షాప్ ఓనర్ కి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని నిర్ణీత సమయంలో సన్న బియ్యం పంపిణీ జరగాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, రేషన్ షాప్ డీలర్ల సంఘం అధ్యక్షుడు.. ఆ షాపు యజమాని ఆగం రెడ్డి,బంటి గౌడ్, గౌరిగేమల్లేష్ ,కొంద్రు,హనుమంతు,నిరంజన్, రామ్ రెడ్డి , ఐలేష్ యాదవ్, బర్ల కృష్ణ పాల్గొన్నారు.

## కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో కార్యాచరణ సమీక్ష సమావేశం



సికింద్రాబాద్/ఉప్పల్, జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్.ఎఫ్ నూతన గ్రామ కమిటీల నిర్మాణం, ముప్పై యేండ్ల ఉద్యమ ప్రస్థానం, సాధించిన విజయాలు, 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల గూర్చి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని పలు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొరపాక అంజి, ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు మరియు మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ కేశపాగ రాంచందర్ మాదిగ ఎంఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హాజరై కార్యక్రమంలో మాట్లాడారు. సంస్థాగత నిర్మాణం కోసం పని విభజన చేసుకుని మంద కృష్ణ మాదిగ ఆదేశాలు అమలు చేయాలని, యువతరాన్ని ఎమ్మార్పీఎస్ లో భాగస్వామ్యం చేయాలని, సమాజం లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నాయకత్వం వహించడానికి సిద్ధపడాలని, జులై 07 తేదీన ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్దఎత్తున పండుగ వాతావరణం తలపించేలా నిర్వహించాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ ఎన్టీఆర్ నగర్ డివిజన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దేవనూరి అజయ్,జనరల్ సెక్రెటరీ మొద్దు రాజ కుమార్, వైస్ ప్రెసిడెంట్ దయానంద్ యాదగిరి , ఆనంద్ , ట్రెజర్ జానీ ఆర్గనైజర్ ఎల్లయ్య, బ్రహ్మ వెంకట్, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్ హరి కృష్ణ,శివ, తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోవు ఎనిమిదవ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ. సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తెలంగాణ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుపతయ్య, నిరంజన్, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్ నారాయణ తదితరులు.

## బొల్లారం ఫిహుఫిన్ సంస్థ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి



కూకట్‌పల్లి, జూన్ 24(వాయిస్ టుడే) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ గ్రామంలో ఫిహుఫిన్ సంస్థ నూతన కార్యాలయాన్ని సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బంగారిగల్ల రాజగోపాల్ మాట్లాడుతూ ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం ప్రతీ ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార పరంగా సంపాదించడం కాకుండా పెట్టుబడులు ద్వారా తక్కువ వ్యవధిలో అధిక లాభాలు అర్జించవచ్చని అందుకు తమ సంస్థ లో భాగస్వాములుగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

## బోనాల పండుగకు నిధులు పెంచండి

### – మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి పత్రం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని దేవాలయాల్లో ప్రతి ఏటా బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గుడి లకు మంజూరు చేసే అమౌంట్ నీ పెంచాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు తప్పకుండా పెంచుతాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రొఫెసర్ ఖాసీం సార్‌ను ఆహ్వానించిన దళిత గిరిజన ఆదివాసీ జే ఎ సి

### రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానం

### అంబేద్కర్ అభయహస్తం సాధనకై చలో హైదరాబాద్

కుత్బుల్లాపూర్ జూన్ 23(వాయిస్ టుడే): జూన్ 26 న హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ పై రౌండ్ టేబుల్ సమావేశము విజయవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం ను ఆహ్వానించిన దళిత గిరిజన ఆదివాసీ జే ఎ సి సభ్యులు మహా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ మాట్లాడుతు చేవెళ్ల ఎస్ సి, ఎస్ టీ డిక్లరేషన్ లో అంబేద్కర్ అభయ హస్తం తెలంగాణా లో ప్రతి ఎస్ సి ఎస్ టీ కుటుంబాలకు కుటుంబానికి 12 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని అలాగే అదే డిక్లరేషన్ లో ఎస్ టీ ఆదివాసీల కుటుంబాల అభివృధి కోసం 12 అంశాలను ప్రకటించడం జరిగింది ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడిచిన పై వాగ్దాన్ని అమలు పర్చడం లో నిర్లక్ష్యం వహిస్తూ వస్తున్నారు కావున వెంటనే చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించాలని మహా ఎమ్ ఆర్ పి ఎస్ గా డిమాండ్ చేస్తున్నామని ప్రభుత్వానికోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకురి సురేందర్ సన్ని మాదిగ, బి వై కె ఎ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందేలవెంకటేష్, మహా ఎంఆర్పిఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొనారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 23(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..

అనంతరం పలు ఆహ్వానాలు, వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు... ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు చాలా సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## గృహ హింస చట్టం ..సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఉమెన్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

జూబ్లీహిల్స్ 23 జూన్ (వాయిస్ టుడే ): బోరబండ సాయిబాబా నగర్ కమ్యూనిటీ హాల్ లో 23-06-2025 సోమవారము గృహహింస చట్టం Domestic Violence పై CDEW ( సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఉమెన్) వారు మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మన బోరబండ అడ్మిన్ ఎస్ఐ నాగుల్ మీరా.. ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . మరియు సి డి ఈ డబ్ల్యూ డిపార్ట్ మెంట్ వారు మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సాయిబాబా నగర్ కాలనీ అధ్యక్షుడు ఎం రమేష్ నాయక్ , మరియు అంగన్వాడీ టీచర్స్ నీతి సురేఖ,హెప్సిబ, హెల్పర్ మహాదేవి, కాలనీ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజావాణిలో సమస్యలపై ఫిర్యాదు ఇచ్చిన.. వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య

యూసుఫ్ గూడా సర్కిల్ 19 లోని ప్రతి సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జక్కయ్య బేగం ఫిర్యాదు ఇచ్చిన వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య .. వెంగళరావు నగర్ డివిజన్లో ఉన్న కొన్ని బస్తీలలో నోటరీ స్థలాల ఇల్లు నిర్మాణం జరుగుతుంటే అక్కడ వెళ్లొద్దని... మరియు పార్కులో చెత్తాచెదరం ఉండడంతో వాకింగ్ వచ్చే ప్రజలకి ఇబ్బంది కలుగుతుందని అధికారులతో కలిసి సమస్యలు వివరించిన వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య రావు.. తమ ఇచ్చే ఫిర్యాదును పూర్తిచేయాలని అధికారులను కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జకియా బేగం.. టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రసిద. మరియు జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకై జూలై 9న జాతీయ సార్వత్రిక సమ్మె



## భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు

### ఘనంగా కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ నివాళులు

కూకట్‌పల్లి, జూన్ 24(వాయిస్ టుడే) దేశం కోసం బలిదానమైన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్) పురస్కరించుకుని స్నేహపురి కాలనీలో ఉన్న భారతీయ జనతా పార్టీ దిమ్మ వద్ద వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులని వారు కొనియాడారు, శ్యామ ప్రసాద్ ముఖర్జీ లేకుంటే భారతీయ జనతా పార్టీనే లేదని, కాశ్మీర్ పై నెహ్రూ చేసిన తప్పులపై ప్రశ్నించే గొంతే శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు, నాడు వారు 370 ఆర్టికల్ పూర్తిగా వ్యతిరేకించి ఉద్యమాలు చేసిన తీరును మనమంతా స్మరించుకోవాలని, దేశానికి ఆయువు లాంటి కాశ్మీరే లేకుంటే దేశమే లేదని నాడు వారు చెప్పిన తీరు అతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త లోపల ఈ దేశ ప్రజల లోపల మెదులుతూనే ఉందన్నారు, నాడువారు ప్రశ్నించే తీరుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జైల్లో పెట్టినప్పటికీ ప్రాణ త్యాగానికైనా వెనుకాడనని కానీ ఈ దేశ భవిష్యత్తు విషయంలో తప్పు చేస్తే కాంగ్రెస్ పార్టీని తప్పకుండా ప్రశ్నిస్తానని వారు మాట్లాడిన తీరు స్ఫూర్తిదాయకం, జన సంఘ్ స్థాపనలో వారి ఆలోచన విధివిధానాలు ఖచ్చితమైన దేశ భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోవడంలో ముందుండే వారిని వారన్నారు, వారు నేర్పిన స్ఫూర్తితోనే వారు నడిచిన బాటలోనే నేడు భారతీయ జనతా పార్టీ అంచలంచలుగా ఎదిగి ఈ దేశంలో మూడోసారి అధికారం చేపట్టేమని వారన్నారు, ఒకే దేశంలో ఇద్దరు ప్రధాని ఎలా ఉంటారని నాడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ గర్జించిన తీరు ప్రజలందరూ మదిలో ప్రతి కార్యకర్త లోపల మెదులుతూనే ఉందన్నారు, అదే బాటలో నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనదేశంలో చిన్న దాడి జరిగిన మీ ఇంట్లో కొచ్చి కొడతామనే విధంగా పరాగి దేశం పాకిస్తాన్పై విరుచుకుపడిన తీరును మనమందరం గమనించాలన్నారు, నేడు వారి వర్ధంతిన వారు మనకు అందించిన మార్గదర్శకాలను మునుముందు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా తెలియపరచాల్సిన బాధ్యత ప్రతి కార్య కర్త పై ఉందని వారన్నారు, ముఖర్జీ కన్న కలలు నేడు సహకారం అవుతున్నాయని మనమంతా గుర్తించాలన్నారు,

## కూకట్‌పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

### కోడలు మృతి, మామ, మనవడికి తీవ్ర గాయాలు




కూకట్ పల్లి, జూన్ 24(వాయిస్ టుడే) కూకట్‌పల్లిలోని పిల్లర్ నంబర్ 761 వద్ద సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, ఆమె మామ, మూడేళ్ల కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. తుల్జాపూర్ నుంచి తిరిగి వస్తుండగా కారు బ్రేక్‌డౌన్ అవ్వడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. నారాయణ గూడకు చెందిన ప్రమోద్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రమోద్ కుమార్ అల్లుడు, అతని కుటుంబ సభ్యులు తుల్జాపూర్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కూకట్‌పల్లిలోని పిల్లర్ నంబర్ 761, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా వారి కారు అకస్మాత్తుగా బ్రేక్‌డౌన్ అయింది. దీంతో వారు కారు ఆపి, వాహనం దిగారు.అదే సమయంలో మియాపూర్ వైపు నుంచి వేగంగా వస్తున్న బొలెరో గూడ్స్ వాహనం అదుపుతప్పి ప్రమోద్ కుమార్ కోడలు, దాబిల్పురాకు చెందిన కృతిక (30), ఆమె కుమారుడు మాధవ్ (3), అలాగే కృతిక తండ్రి (73)లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారికి తీవ్ర రక్తస్రావమైంది.వెంటనే వారిని కేపీహెచ్‌బీలోని శ్రీ హోలిస్టిక్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులు కృతిక అమిత్ కరణ్ భార్య అని, ఆమె అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. మాధవ్, అతని తాతకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారిద్దరూ చికిత్స పొందుతున్నారు.ఈ ఘటనపై కూకట్‌పల్లి పోలీసులు కేసు నంబర్ 826/2025 కింద భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 105, 125(a) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ రెండు ముక్కలు కాకుండా ఒకే దేశం.. ఒకే చట్టం.. ఒకే రాజ్యాంగం అన్నయోధుడు

### - భువనగిరి యాదాద్రి జిల్లా బిజెపి అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా జిల్లా కార్యాలయంలో సోమవారం రోజు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ముందుచూపు వల్ల భారతదేశ రెండు ముక్కలు కాకుండా ఒకే దేశం ఒకే చట్టం ఒకే రాజ్యాంగంగా వెలుగొందుతోందని జనసంగ్ స్థాపించి మొదటిసారి పోటీ చేయడంతో మూడు సీట్ల ద్వారా ప్రారంభమై దేశంలోని చాలా రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో కొనసాగుతూ రాష్ట్రాలతో పాటు దేశాన్ని అభివృద్ధి పరంగా ముందుకు తీసుకు వెళుతూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయా దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి,పట్నం కపిల్ , ఆకుతోట రామకృష్ణ,పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్, ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,ఉడుత భాస్కర్, కార్యదర్శులు గుల్లన తిరుమలేష్, కొలిచెలిమ మల్లికార్జున్,మంగు నరసింహారావు, కానుకుంట్ల రమేష్ , పృధ్వీ,రావుల సంతు, అజయ్, కోళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు కార్మిక సంఘాల పిలుపు



సికింద్రాబాద్, జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కులను హరించి వారి శ్రమతో బడా పరిశ్రామిక వేత్తలకు సంపద సృష్టించేందుకు ప్రయత్నాలను వేగవంతం చేసిందని, ఆ విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నదని అందులో రాష్ట్రంలో పనిచేయుచున్న పారిశ్రామిక, ప్రభుత్వ రంగ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, అసంఘటితరంగా, ఆటో, హమాలి, గిగ్ వర్కర్స్, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, జిహెచ్ఎంసి, గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ లాంటి లక్షలాదిమంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని,నరేంద్ర మోడీ విధానాలను తిప్పికొట్టాలని కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది.

ఈ మేరకు మంగళవారం సికింద్రాబాద్ లోని రైల్వే మజ్దూర్ యూనియన్ ఆఫీసులో కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీ చంద్రశేఖర్, విజయ్ కుమార్ (ఐ ఎన్ టి యు సి), ఎస్ బాలరాజ్, ఎం నరసింహ (ఏఐటీయూసీ), జి ఉదయ భాస్కర్ రావు,రెబ్బ రామారావు (హెచ్ఎంఎస్), పాలడుగు భాస్కర్, జే వెంకటేష్ (సిఐటియు) అనురాధ (ఐ.ఎఫ్.టి.యు) ఎంకే బోస్ (టి ఎన్ టి యు సి) యు ప్రవీణ్ (టి యు సి ఐ) నాయకులు హాజరై మాట్లాడారు. గతంలో కేంద్ర కార్మిక సంఘాలు మే 20 వ తేదీన సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇవ్వగా భారత్ పాకిస్తాన్ యుద్ధ వాతావరణం గ్రహించి కార్మిక సంఘాలు సమ్మెను వాయిదా వేసాయని, ఇదే అదునుగా భావించిన కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చేందుకు కార్యాచరణను వేగవంతం చేశారని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్నటువంటి కార్మిక శ్రమలను దోచి పెట్టుబడిదారులకు అప్పజెప్పేందుకు ఎనిమిది గంటలు పని దినం కార్మిక వర్గం పోరాడి సాధించుకోగా దాని స్థానంలో 12 గంటలు పనిచేయాలని మార్పులు చేయడం కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు. కార్మికులకు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు గాని, యాజమాన్యాలతో హక్కు లకై చర్చించే హక్కు గాని, సమస్య పరిష్కారానికి సమ్మె నిర్వహించే హక్కు గానీ, స్వాతంత్రానికి ముందు ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మిక వర్గం సాధించుకోవడం జరిగిందని అలాంటి చట్టాలను ప్రస్తుత కోడ్ల లో లేకుండా చేయటం దుర్మార్గమని వారు విమర్శించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మికుల పని గంటలను తగ్గించాల్సింది పోయి ప్రస్తుత ప్రభుత్వం పని గంటలను పెంచడం వల్ల కార్మికులపై తీవ్ర పని భారం పడుతుందన్నారు. కార్మిక చట్టాలైనటువంటి పిఎఫ్, ఈఎస్ఐ కార్మికులకు అందటం లేదని ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ స్కీం రద్దు చేయడం ద్వారా అనేక సంవత్సరాలు ఉద్యోగాలు నిర్వహించిన ఉద్యోగులు ఖాళీ చేతులతో ఇంటికి వెళ్లే పరిస్థితులు వస్తున్నాయన్నారు. న్యూ పెన్షన్స్ స్కీమును రద్దుచేసి పాత పెన్షన్ స్కీమును పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన చట్టాలను కార్మికులపై రుద్దేందుకు ప్రయత్నిస్తుందని, గతంలో కరోనా సమయంలో రైతు చట్టాలను మార్చి రైతులకు అన్యాయం చేయాలని చూస్తే దేశంలో ఉన్నటువంటి రైతాంగం పోరాటాలు నిర్వహించి ఆ రైతు చట్టాలను రద్దు చేసుకోవడం జరిగిందని, అదే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల పరిరక్షణకై పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, కృష్ణమూర్తి, సిఐటియు నాయకులు కుమార స్వామి, ఎహ్ ఎం ఎస్ నాయకులు అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి: తిగుళ్ల రామేశ్వర్ గౌడ్

### సికింద్రాబాద్ నియోజకవర్గంలో పర్యటన





సికింద్రాబాద్, జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ ఎం.ఎల్.ఏ టి.పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గం లోని పలు డివిజన్లలో బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిగుళ్ల రామేశ్వర్ గౌడ్ పర్యటించి, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. పార్టీ కి సంబంధించి అనేక అంశాలు కార్యకర్తలతో కలిసి రామేశ్వర్ గౌడ్ చర్చించారు. రాబోయే రోజులలో పార్టీ మరింత బలోపేతం చేసి , పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. అనంతరం అడ్డగుట్ట డివిజన్ లోని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇస్మాయిల్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి పై అరా తీసి , ఎలాంటి ఇబ్బంది ఉన్న తన దృష్టి కి తీసుకరావాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. తార్నాక డివిజన్ లోని మానికేశ్వరి నగర్ లో మూడు రోజుల క్రితం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు ప్రశాంత్ తండ్రి పురుగుల స్వామి మరణించిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి , ధైర్యంగా ఉండాలని తెలిజేసి ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు.





## నీతివంతమైన రాజకీయాలే వ్యవస్థను బతికిస్తాయి

### రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య.....

### అవినీతి మంత్రుల పై వెంటనే చర్యలు తీసుకోవాలి....

### టి ఆర్ డి ఎల్ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్

సికింద్రాబాద్, జూన్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): నేటి రాజకీయాలపై ప్రజలు అసహ్యం పెంచు కుంటున్నారని, కోట్లు ఖర్చు పెట్టి పదవులు సంపాదిస్తున్న కొందరు నాయకులు ప్రజా పనుల కోసం వచ్చిన వారిని రాబందుల్లా పీక్కు తింటూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ (టీఆర్ఎల్డీ) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ తీరును నిరసిస్తూ మూడు ప్రధాన సమస్యలపై దీక్షా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ మంత్రి విజయరామారావు హాజరై మద్దతు తెలుపుతూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ సేవకు మాత్రమే పరిమితమైన రాజకీయం నేడు వ్యాపారులు, సంపన్నుల ప్రవేశంతో పూర్తిగా వ్యాపారంగా మారిందని కృష్ణయ్య దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో కొందరు నాయకులు వందల కోట్లు సంపాదించుకున్నారని, తాము కూడా ఏమీ తక్కువ కాదన్నట్లు నేటి నాయకులు పోటీ పడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి దీనిపై దృష్టి సారించి పటిష్ట చర్యలు తీసుకుంటే చరిత్రలో నిలిచిపోతారని, లేదంటే అవినీతిని ప్రోత్సహించిన వారవుతారని కృష్ణయ్య పేర్కొన్నారు. నేడు అవినీతి బహిరంగమైందని, ఉత్తర భారత దేశంలో పది లక్షలు ఖర్చయ్యే రాజకీయ పోటీకి ఇక్కడ కోట్లు ఖర్చు పెడుతున్నారంటే రాజకీయ దిగజారుడుతనం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అవినీతిపై యుద్ధం ప్రకటించేలా టీఆర్ఎల్డీ అధ్యక్షులు దిలీప్ కుమార్ సామాజిక బాధ్యతను భుజాన వేసుకోవడం అభినందనీయమన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, 2009లో చట్టమైన విద్య హక్కు చట్టాన్ని రాష్ట్రంలో ఇప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి విజయరామారావు మాట్లాడుతూ, రాజకీయ అవినీతి వ్యవహారాన్ని ఒక అంశంగా తీసుకుని దీక్ష చేయడం అభినందనీయమన్నారు. నీతివంతమైన పాలన అని చెప్పి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ అవినీతిని ప్రోత్సహించ కుండా ప్రజలందరూ అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతుకు నాణ్యమైన విత్తనాలు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని, కానీ రేవంత్ సర్కార్ రైతును కష్టాల సుడిగుండంలోకి నెట్టిందని విమర్శించారు. పాత్రికేయులు తెలంగాణ విఠల్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏటా వ్యవసాయ భూమి రియల్ ఎస్టేట్ కబంద హస్తాల్లో చిక్కు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తీరు ముఖ్యమంత్రి స్థాయికి తగ్గట్టు లేదని, గెలిపించిన కొడంగల్ రైతులకే బేడీలు వేయించారని, వీరు పాలకులు కాదని, ప్రభుత్వంలో ఉన్నవారంతా మాఫియా పోలిన వారే ఉన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నేషనల్ పొలిటికల్ జస్టిస్ సంస్థ చైర్మన్ నారగోని మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో బలమైన పాత్ర పోషించిన దిలీప్ కుమార్ అవినీతిపై పోరాటం ఎంచుకోవడం సంతోషం అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయని చట్టం లేదని, ఇవ్వని హామీ లేదని ఎద్దేవా చేస్తూ, రాజ్యాంగాన్ని చంకన పెట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ విద్యా హక్కు చట్టం ఆచరణకు ఎందుకు చొరవ తీసుకోలేదని ప్రశ్నించారు.

ఈ సందర్భంగా టీఆర్ఎల్డీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ, అవినీతి ఆరోపణలు ఉన్న మంత్రుల పై ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఈ అవినీతి అంశంపై గవర్నర్ ను కలుస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాల సమస్య, విద్య హక్కు చట్టం అమలుపై ఆయన ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలన్న చట్టం ఉన్నా పాలకులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ప్రకృతి వ్యవ సాయాన్ని ప్రతి రైతు ఆచరించే లా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఎస్సీ హెచ్ రంగయ్య మాట్లాడుతూ, రానున్న రోజుల్లో సేంద్రియ ఆహార ఉత్పత్తులకే డిమాండ్ ఉంటుందని, ఆ దిశగా రైతును సమాయత్తం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, 100 శాతం రాయితీ ప్రతి రైతుకు అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మరో రైతు విపత్తు కు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర సిద్ధార్థ మాదిగ, ఏపీ కాపునాడు నాయకులు వేల్పూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాలలో హిజ్రాలు అసభ్యకర ప్రవర్తన మానుకోవాలి

**ట్రాన్స్ జెండర్ పీపుల్స్ అసోసియేషన్ హెచ్చరిక....**

**హిజ్రాలకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం....**

**ఆల్ ఇండియా ట్రాన్స్ జెండర్ హక్కుల ఆక్టివిస్ట్ రచన ముద్రబోయిన...**



సికింద్రాబాద్, జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): హిజ్రాలు శుభకార్యాలలో అసభ్యకర ప్రవర్తన మాను కోవాలనీ ట్రాన్స్ జెండర్ పీపుల్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఈ మేరకు సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశం లో ఆల్ ఇండియా ట్రాన్స్ జెండర్ హక్కుల ఆక్టివిస్ట్ రచన ముద్రబోయిన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అనాదిగా హిజ్రాలు శుభకార్యాల సమయంలో భిక్షాటనకు వెళ్లి అక్కడ జరిగే పూజలు, హోమాలు, పెళ్లిళ్లు, పుట్టినరోజులు, వ్యాపార ప్రారంభాలు గృహప్రవేశాల యందు హిజ్రాల దీవెనలు తీసుకొని దాతలు ఇష్ట పూర్వకంగా ఇచ్చే, కట్నాలు ఎంత అయితే అంత తీసుకొని తిరిగి వచ్చే సంప్రదాయం అని, ఇది గత కొన్ని రోజులుగా అనాది గా జరుగుతున్న తంతు దీన్ని ఆసరాగా తీసుకొని హిజ్రాలు శుభకార్యాలలో అపశృతులకు పాల్పడుతున్నారు. నగ్న ప్రదర్శనకు దిగటం కోరినంత కట్నం ఇవ్వకపోయినా ఎడల అసభ్యంగా ప్రవర్తించి ప్రజల మనోభావాలను దెబ్బతీయటం, నోటికి వచ్చినట్లు శాపనార్థాలు పెట్టి శుభ ప్రదమైన కార్యక్రమాలలో అపవిత్రమైన వాతావరణం సృష్టించడం మంచిది కాదనీ, ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారీ గా ఉండాలి, ప్రజలే చరిత్ర నిర్మాతలు అని ఆల్ ఇండియా ట్రాన్స్ జెండర్ హక్కుల ఆక్టివిస్ట్ రచన ముద్రబోయిన హెచ్చరించారు.

పెరుగుతున్న హిజ్రా జనాభాకు తగినన్ని కనీస వసతులు ఇల్లు, ఉపాధి లేవన్నారు. తెలంగాణ ప్రభుత్వం నేటికీ కల్పించలేదనీ, హిజ్రాల అంటే అడుక్కోవడం, వ్యభిచారం చేయడమేనా...? మనుషుల్లా మమ్మల్ని గుర్తించండి అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. రోటి, కప్డా, మకాన్ సమకూర్చటంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. రోజురోజుకు హిజ్రా సముదాయం కనీస అవసరాల సాధనలో తగిన జాగ్రత్తలు అది గౌరవంగా ఆత్మాభిమానం గా ఉండాలనీ వెల్లడించారు. శుభకార్యాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ అసభ్యకరమైన ప్రవర్తనలు మానుకోవాలని, తెలంగాణలో ఉన్న హిజ్రా గురువులందరి సమక్షంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. హిజ్రా సంస్కృతి దిగజారకుండా చూడాలని హిజ్రా కమ్యూనిటీ కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నగ్న సంస్కృతిని పూర్తిగా నిషేధించి, గౌరవంగా ఉంటూ, ప్రజలకు గౌరవాన్ని ఇవ్వాలని, ప్రజలకు మనం ఎప్పుడూ జవాబుదారీగా ఉండాలన్నారు. అప్పుడు మాత్రమే ప్రజలు మనల్ని గౌరవిస్తారని అన్నారు.

ప్రజల వద్ద అసభ్య వ్యాఖ్యలు దిగజారుడు సంస్కృతిని, హీన సంస్కృతిని అరికట్టి తద్వారా హిజ్రా, ట్రాన్స్ జెండర్ సముదాయ హక్కులు అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా హిజ్రాల అందరికీ మనవి చేస్తున్నామన్నారు. హక్కులు, బాధ్యతలు మనకు రెండు కళ్ళ లాంటివి అని కూడా హెచ్చరించారు. తెలంగాణ ట్రాన్స్ జెండర్ & హిజ్రా అసోసియేషన్ నాయకురాలు మోనాలిసా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అవతరించి 11 సంవత్సరాలు ఇద్దరు ముఖ్యమంత్రులు మారారని అయినా ట్రాన్స్ జెండర్ సమస్యలు అపరిష్కృతంగా నే ఉన్నాయన్నారు. భారత సుప్రీంకోర్టు వెలువరించిన థర్డ్ జండర్ జడ్జిమెంట్ రాష్ట్రంలో అమలు చేయాలని కోరామని, తెలంగాణ హైకోర్టును సంప్రదించడం జరిగిందన్నారు. కానీ అమలు కు నోచుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ పర్సన్స్ ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ అమలు లో ఎందుకు జాప్యం జరుగుతుందని పాలకులను ప్రశ్నించారు. అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం వెంటనే మార్గదర్శకాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలనీ, పోలీస్ డిపార్ట్మెంట్లో షీ టీం లందు ఫ్రైడ్ ప్లస్ ట్రాన్స్ జెండర్ వారికి ప్రత్యేక లీగల్ క్లినిక్ ఏర్పాటు చేయాలని మరిన్ని పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హిజ్రా అండ్ ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ నాయకురాలు ఆర్. జస్మిన్ జి .గంగ, సోనీ, అనిత పాల్గొన్నారు.

## శ్రీ వినాయక కాలనీ సమస్యలను పరిష్కరించండి

**– నగర మేయర్, బల్దియా కమిషనర్‌లకు వినతి పత్రం అందించిన కాలనీవాసులు**





వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 23 : గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని శ్రీ వినాయక కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కీ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణిని ఆమె చాంబర్లో కలిసి కాలనీ సమస్యలపై వివరించి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా సుభాష్ రావు మాట్లాడుతూ శ్రీ వినాయక కాలనీ ఏర్పడి సుమారుగా 20 సంవత్సరాలు కావస్తుంది. 500 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నాయి. అయినను కాలనీలో ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మంచినీటి నల్ల కలెక్షన్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు కాలేదని వాపోయారు. వర్షాకాలం వచ్చిందంటే కాలనీ మొత్తం బురదమయంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సమస్యలపై పలుమార్లు స్థానిక కార్పొరేటర్ మున్సిపల్ అధికారులకు విన్నవించిన కూడా పరిష్కారం కాలేదని వాపోయారు. సమస్యలను విన్న కమిషనర్, మేయర్ లు తక్షణమే అధికారులను కాలనీలో పర్యటించి, టెండర్లను పిలిచి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుభాష్ రావు, మరియు కుమారస్వామి, శ్రీకాంత్, నరసన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మడికొండ మురుగు కాలువల దుస్థితి.. ఇకనైనా మారదా పరిస్థితి

**సమస్య ఒక చోట..**

**పెకిలించింది మరో చోట..**

**కాలువను దాటుతున్నప్పుడు ప్రమాదం సంభవిస్తుందన్న భయం**

**వర్షాలు తీవ్రతరమైతే మా పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్న ప్రజలు**

వాయిస్ టుడే, కాజీపేట: వర్షాకాలం ప్రవేశించి వానలు కురుస్తున్న నగరంలోని మురికికాలువల నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం మడికొండ లో వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఉన్న మురుగు కాలువల దుస్థితి అధ్వానంగా ఉందని.. ఇకనైనా ఆ మురుగు కాలువల పరిస్థితి మారదా అని స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. గత కొంతకాలంగా మురుగు కాలువల సమస్యలపై స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులపై ఒత్తిడి తేవడంతో మున్సిపల్ అధికారులు కాలువల క్లినింగ్ పేరుతో కొంతమంది స్థానిక ప్రజల ఇంటి ముందు ఉన్న కాలువలపై ఉన్న కప్పులను జేసీబీ సహాయంతో పెకిలించి రోడ్డు పక్కన పడవేశారు. కానీ 'పుండు ఒక చోట ఉంటే మందు ఇంకొకచోట రాసినట్టుగా' అధికారులు సమస్య ఒక చోట ఉంటే మరో చోట వేరే వాళ్ల ఇంటి ముందు ఉన్న మురుగు కాలువలపై ఉన్న పైకప్పులను తొలగించారు. ఈ క్రమంలో గత 15 నుండి 20 రోజుల వ్యవధిలో సమస్యను పరిష్కారమయ్యే విధంగా చొరవ చూపుతామని అధికారులు హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.



అధికారుల చుట్టూ తిరుగుతున్న కూడా ఇంకా సమస్య పరిష్కారం కావట్లేదని.. చిన్నపిల్లలు, వృద్ధులు తమ ఇంటి ముందు ఉన్న మురుగు కాలువలను దాటుతున్నప్పుడు అందులో పడి ఏ ప్రమాదం సంభవిస్తుందోనన్న భయం గుప్పిట్లో బ్రతుకుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వర్షాలు తీవ్రతరమై వరద నీటితో కాలువలు నిండుతే ఏంచేయాలో అర్థం కావడంలేదని అంటున్నారు. ఈ సమస్య పట్ల మున్సిపల్ కమిషనర్, అధికారులు అతి త్వరగా స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. లేనియెడల కాజీపేటలోని మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు తమ కుటుంబాలతో కలిసి నిరసన తెలుపుతామని హెచ్చరిస్తున్నారు.



మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల మురుగు కాలువలోని నీరు స్తంభించిపోయి అందులో దోమలు, ఈగలు వలన అనారోగ్య పాలవుతున్నామని.. పైకప్పు తొలగించినందున మోరీ దాటడానికి వీలు లేకుండా ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని భయపడుతున్నాం. కొత్తగా వచ్చిన కమిషనర్ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము.

**–పోతులూరి నాగయ్య, స్థానికుడు మడికొండ**



మురుగు కాలువ పైకప్పులు తొలగించడం వలన మా షాపులు నడుపుకోలేకపోతున్నామని, పని చేసుకుంటేనే మాకు ఒక రూపాయి దొరుకుతుందని, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ హడావిడిగా వచ్చి షాపుల ముందు ఉన్న మురుగు కాలువ పైకప్పులు తొలగించి సమస్యను పరిష్కరించకుండా అలాగే వదిలేశారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నపించుకున్న పట్టించుకోవట్లేదు.

**– ఆవుల అశోక్, స్థానికుడు మడికొండ**



## భువనగిరి మున్సిపాలిటీకి 13 కోట్ల 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**– భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి మున్సిపాలిటీకి 13 కోట్ల 60 లక్షల రూపాయలతో మండలంలోని గ్రామాలకు 9 కోట్ల 50 లక్షల రూపాయలతో హెచ్ఎండిఏ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు గంజి మార్కెట్ యార్డులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేసిన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గంజ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు.పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు.పట్టణ కేంద్రంలో మండల పరిధిలోని వివిద గ్రామాల్లో మంజూరైన హెచ్ఎండిఏ నిధులతో పలు పనులకు శంకుస్థాపన చేశారు. గత పది ఎండ్లలో హెచ్ఎండిఏ నిధులు 75 కోట్ల రూపాయలు వస్తే ఒక్క సంవత్సరంలో 56 కోట్ల రూపాయలు తీసుకొచ్చామని అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, పది సంవత్సరాలలో ఏ పేద వాడికి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి 3500 ఇండ్లు ఇచ్చిందని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా పేదలకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.భువనగిరికి మహర్దశ పట్టిందని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివ్రుద్ది చేస్తానని అన్నారు.




## నూతన పెన్షన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

**విశ్రాంత ప్రభుత్వఉద్యోగుల సంఘం తొర్రూరు మండలశాఖ డిమాండ్**

తొర్రూరు, జూన్ 23 వాయిస్ టుడే : భారత పార్లమెంట్లో ఇటీవల దేశంలోని పెన్షనర్లకు తీవ్ర నష్టం కలిగించే విధంగా రూపొందించిన నూతన పెన్షన్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తొర్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మహబూబాద్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెన్షన్లు పొందుతున్న పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరిగే విధంగా నూతనంగా ప్రభుత్వం రూపొందించిన చట్టాన్ని తక్షణమే ఉప సంహరించు కోవాలని పెన్షనర్ల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు మైస నాగయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు సోమయ్య నేత్రుత్వంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తొర్రూర్ మండల శాఖ అధ్యక్షుడు ఇట్టే సోమారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నూరు కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఎం డి యాకూబ్, కోశాధికారి చెన్నోజు విజయ్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. పార్లమెంట్లో నూతనంగా ఆమోదించిన ఈ చట్టం వల్ల దేశవ్యాప్తంగా పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేంతవరకు ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెన్షన్ల సంఘాలన్నీ సంఘటితంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధానమంత్రి కార్యాలయానికి తమ డిమాండ్లను చేరవేసినందుకుగాను ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం తొర్రూర్ మండల శాఖ నాయకులు ఇట్టే సోమారెడ్డి మన్నూరు కోటయ్య , ఎండి యాకూబ్, చెన్నోజు విజయ్ కుమార్, కాల్సాని శ్రీనివాస్ రెడ్డి హనుమన్ల కృష్ణారెడ్డి, కాల్సాని మాసిరెడ్డి, దీకొండ వీరభద్రం, మంద సోమిరెడ్డి, కోమల్ల కిషన్ రావు, బోడ బాలాజీ, సత్య రెడ్డి పాల్గొన్నారు.



## జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

తొర్రూరు, జూన్ 23 వాయిస్ టుడే : అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలోని సిఐటియు మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి జమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుంట ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసేందుకు కుట్రలు పన్నుతుందని ఆ కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారీ వ్యవస్థ కోసం అంబానీ ఆదానీలకు కొమ్ముకాస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కార్మికులను నట్టేట ముంచేందుకే కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయాలని చూస్తుందని విమర్శించారు. ప్రతి ఒక్క కార్మికుడు నడుం బిగించి కార్మిక చట్టాల పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాకయ్య, రాములు, హమాలీ వర్కర్స్ నాయకులు మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యునిగా సూరం ఉపేందర్ రెడ్డి



తొర్రూరు, జూన్ 23 వాయిస్ టుడే : TPTF అధికార మాస పత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యునిగా సూరం ఉపేందర్ రెడ్డి గారు ఎంపిక కావడం పట్ల TPTF తొర్రూరు మండల శాఖ అధ్యక్షులు కొండం జనార్దన్ ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. నాటి APTF నేటి TPTFలో వివిధ హోదాల్లో పనిచేసి మహబూబాబాద్ జిల్లా తొలి ప్రధాన కార్యదర్శిగా సంఘ విస్తృతికి కృషి చేసి TPTF భవన్ తొర్రూరు మరియు TPTF మహబూబాబాద్ జిల్లా కార్యాలయముల నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషించారు.


## దుద్దిళ్లకు సందెల ఘనస్వాగతం..

**500మంది కార్యకర్తలతో స్వాగతం..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషిచేయాలి**



కాజీపేట, వాయిస్ టుడే: రాష్ట్ర ఐటి శాఖమంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు ఇటీవల టిపీసిసి ప్రధానకార్యదర్శి గా నియామకమై మంథిని నియోజకవర్గం కాటారం కు వెళ్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మడికొండ చౌరస్తాలో ఘనస్వాగతం పలికారు. స్టేట్ ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకుడు, 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 500మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు దుద్దిళ్ళ శ్రీను బాబు కు మడికొండలో చౌరస్తాలో శాలువ, బొకేతో శీను బాబు కు ఘన స్వాగతం పలికారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషిచేయాలని టిపీసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చుంచు చంద్రయ్య, తొట్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్ వసుకుల శంకర్, ఇమ్మడి బాబు, సత్యవరం మధుకర్, సురేందర్, దేవర రమేష్, శివాజీ, మహేందర్ రెడ్డి, రడపాక కిషన్, మాతంగి నరసింహా, దువ్వ శ్రీకాంత్, విజయ్, చింటూ, యాసిన్, చిన్న, జావిద్, అర్జున్, చంటి, వినయ్, స్వామి, కిషన్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జంగా అభిమానులు పాల్గొన్నారు.



## అధైర్య పడవద్దు అండగా ఉంటా

**హన్మాజీపేట గ్రామంలో దగ్ధమైన ఇల్లును పరిశీలించిన ప్రభుత్వ విప్**

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్**

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగి మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ మైసయ్య ఇల్లు దగ్ధం కాగ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దగ్ధం అయిన ఇల్లును పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సెస్ అధికారులతో, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తక్షణ సహాయం కింద పరిహారం అందజేయాల్సిందిగా సూచించారు. నిత్యావసర వస్తువులు బాధిత కుటుంబానికి అందజేశారు. వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## చిన్ననాటి బడికి ఎమ్మెల్యే చేయూత

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తాను చిన్న నాడు చదువుకున్న, స్వగ్రామమైన కోరుట్లపేటలోని ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం సందర్శించారు. పాఠశాలకు సంబంధించిన పలు అంశాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల కొరత ఉందని తెలుసుకొని విద్యా వాలంటరీ కోసం నెల నెల 6వేల రూపాయలను తాను సొంతంగా చెల్లిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం కృషి చేస్తానని తెలుపుతూ విద్యా సంబంధిత అధికారితో ఫోన్లో మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశంపై కూడా జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చిన్ననాడు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతుగా అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నికూలాల అభ్యున్నతే నా ధ్యేయం..

**మీరిచ్చిన పదవి**
**సదా మీ కోసమే పాటుపడుతా**

**శిలఫలకాలతో కాలయాపన**
**చేసే తీరు నాది కాదు..**

**నాకున్న మిత్రులలో అధికులు**
**మున్నూరుకాపులే**

**ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని**
**ముందుకు సాగుతున్న**

**మున్నూరుకాపు సంఘం భవననిర్మాణ**
**పూజలో ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ, వాయిస్ టుడే: ప్రజలిచ్చిన అవకాశాన్ని వారి అభ్యున్నతి,అభివృద్ధి కోసమే నిత్యం పాటుపడతానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ అలంకార్ జంక్షన్ వద్ద రూ.705.84 లక్షల సీఎంఏ నిధులతో నిర్మించనున్న ఉమ్మడి జిల్లా మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా ఓట్లు వేసిన ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి ఈ రోజు ఇంతటి మహోత్తర కార్యక్రమానికి ఆజ్యం పోసుకున్నానని తెలిపారు. మీరిచ్చిన ఈ అందెలన్ని ప్రతి సందర్భంలో ప్రజల కోసమే పనిచేయాలని కృతనిశ్చయంతో ముందుకు వెళ్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరం శంకుస్థాపన చేసిన ప్రతి పనిని నిర్ణీత సమయంలో పూర్తిచేస్తామని, కాలయాపన చేసే తత్వం మా ప్రభుత్వానికి లేదని అన్నారు. సకాలంలో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తే ముఖ్యమంత్రిని ఆహ్వానించి వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.

రాజకీయంగా, వ్యక్తిగతంగా నాకున్న మిత్రులలో అధికులు మున్నూరు కాపు వారేనని.. నా అభ్యున్నతి ఆలోచనల్లో చాలా వరకు భాగస్వాములు అవుతున్నారని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సమిష్టి కృషితో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఈ.వి శ్రీనివాస్, కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మి సురేందర్, మానస రాంప్రసాద్, మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- బీజేపీ సీనియర్ నాయకుడు జీడి మల్లేష్**

జమ్మికుంట జూన్ 23 (వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి సీనియర్ నాయకులు జమ్మికుంట పట్టణ మాజీ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. ఈరోజు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాని దివస్ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పలు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం కార్యకర్తలతో కలిసి మల్లేష్ చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఒకే చట్టం, ఒకే జెండా ఉండాలని, ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు నేరుగా అందాలని, తద్వారా పేదరికం లేనటువంటి భారతదేశాన్ని నిర్మించాలని, శ్యామ ప్రసాద్ ముఖర్జీ అనేక ఉద్యమాలు చేశాడని, అతని ఆశయాలకు కనుగుణంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహోసపేత నిర్ణయాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్నదని మల్లేష్ గుర్తు చేశారు. శ్యామప్రసాద్ ముఖర్జీ బలిధానమైన జూన్ 23 నుండి అతని జయంతి అయిన జులై 6వ తేదీ వరకు బిజెపి కార్యకర్తలు వారి బూత్ లల్లో చెట్లను నాటాలని మల్లేష్ పిలుపునిచ్చారు. చెట్లను నాటడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించవచ్చని, రాబోయే తరాలకు పొల్యూషన్ లేనటువంటి వాతావరణం నిర్మాణానికి చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని, ప్రజలకు ఉపయోగపడే ఫలాలను అందిస్తాయని మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోడె%శ్రీ% రాజు, ఠాగూర్ రాకేష్, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, పుల్లూరి ప్రశాంత్, నాగపురి విజయ్, కవంపల్లి రాజేందర్, వీణవంక శివ,తదితరు పాల్గొన్నారుద.

## మాధకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమైంది

**యువత సన్మార్గంలో ముందుకు సాగాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



ఇల్లంతకుంట , మాదకద్రవ్యాల నిర్మూలన లో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమైందనని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులు,పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం–అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు ప్రకృతిని ప్రేమిస్తు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.మాధకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థిని విద్యార్థులు భాగస్వామ్యం కీలకమని,మాధకద్రవ్యాల వలన కలుగు అనర్ధాలపై కుటుంబ సభ్యులకు,స్నేహితులకు,గ్రామాల్లో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరు చెట్లు నాటుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అలవాటు చేసుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం

విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశాక వారితో సెల్ఫీ పాయింట్ వద్ద సెల్ఫీ దిగి విద్యార్థులతో కాసేపు ఎస్పీ ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ మొగిలి, టాస్కోఫ్ర్స్ సి.ఐ నటేష్,ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు అశోక్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య మృతి



హుజురాబాద్ జూన్ 23 (వాయిస్ టుడే): ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చిన రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు కొండపాక శంకరయ్య కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ హుజురాబాద్ పట్టణంలోని తన నివాసంలో సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్దులతో పాటు, సమాజంలో ఉన్న వివక్ష, అణిచివేతలు, అసమానతలు రూపు మాపాలని కోరుకున్న మహోన్నతమైన వ్యక్తి అని శంకరయ్య స్నేహితులు, గ్రామస్థులు తెలిపారు. శంకరయ్య మల్యాల, బోయినపల్లి, గోపాల్ పూర్, మంథని, జమ్మికుంట, లక్కారం ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసిన సమయంలో ఎంతో మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారు చేసి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారు. పూర్వ విద్యార్థులలో ఎంతో మందిని ప్రస్తుతం పోలీసులుగా, ఫిజికల్ డైరెక్టర్లు గా తయారు చేశారు. శంకరయ్య మృతి తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, మిత్రులు, సన్నిహితులు, గ్రామస్తులు తీవ్ర ద్రిగ్భాంతికి గురైయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని గ్రామస్తులు, మిత్రులు, పూర్వ విద్యార్థులు తెలిపారు.

# స్వంత గ్రామంలో అభివృద్ధి సంగతేంటి?

**విదేశాల పర్యటనకే ప్రాధాన్యత నా?**

**ఎమ్మెల్సీ గా నువ్వు చేసిన అభివృద్ధి ఎంత?**

**పాడి కౌశిక్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కాంగ్రెస్ యువనేత ప్రశాంత్**



వీణవంక జూన్ 23 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్వగ్రామమైన వీణవంక మండలంలో చేసిన అభివృద్ధి ఎక్కడ? అని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ మద్దుల ప్రశ్నించారు. కనీసం తన సొంత ఊరుని కూడా కౌశిక్ అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా సుమారు రెండేళ్లు ఉన్నా, ఎమ్మెల్యేగా ఏడాది దాటుతున్నా నియోజకవర్గ అభివృద్ధిపై కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ ను విమర్శించడానికి బీఆర్ఎస్ నాయకులకు నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి రూ.1000 కోట్లు అని చెప్పి కనీసం నియోజకవర్గంలో పట్టించుకోకుండా విదేశీ పర్యటనలు చేస్తూ కాలాన్ని వెల్లదీస్తున్నారని విమర్శించారు.

నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే జననేత ప్రణవ్ బాబు అని వెల్లడించారు. ఎమ్మెల్సీగా ఉండి సైతం హుజురాబాద్ నియోజకవర్గానికి పైసా పనిచేయని నాయకుడు కౌశిక్ రెడ్డి అని విమర్శించారు. తన సొంత మండలం అయిన వీణవంకలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందించాలనే సోయి లేని నేత ఎమ్మెల్యే అని ప్రశాంత్ విమర్శించారు. డబుల్ ఇండ్లు శిథిలావస్థకు చేరుకుంటున్న కూడా స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి కనీస పట్టింపు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రణవ్ బాబు మాత్రం ప్రజా క్షేత్రంలో చేస్తున్న పనుల గురించి జనం అందరికీ తెలుసని వెల్లడించారు. ప్రణవ్ బాబు తాత ల కాలం నుంచి ప్రజాక్షేత్రంలో నే ఉండి ప్రజా సేవ చేస్తున్నారని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి నీకు ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యేకు రాజీనామా చేసి మరోసారి గెలిచే దమ్ముందా? అని సవాల్ విసిరారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం చేసిన పనులు ఏమిటో కౌశిక్ రెడ్డి చెప్పాలని అడిగారు. స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై ప్రజాక్షేత్రంలో చర్చకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమని స్పష్టం చేశారు. ప్రణవ్ కనీసం గా వార్డు మెంబర్ గా గెలవలేదని గులాబీ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని, కానీ, ఆయన తాతల కాలం నుంచి రాజకీయం ఆ కుటుంబంలో కొనసాగుతున్నదని, ఆ సంగతి గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. మరోసారి తమ జననేత ప్రణవ్ జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## 4 ఇంక్లైన్ గ్రామపంచాయతీ సెక్రెటరీ కి వినతి పత్రం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 23: బిఆర్ఎస్ 4 ఇంక్లైన్ ఇన్చార్జి బానోత్ రాము నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. రేగా కాంతారావు ఆదేశానుసారం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో చుంచుపల్లి మండలం 4 ఇంక్లైన్ బిఆర్ఎస్ ఇంచార్జ్ బానోత్ రాము నాయక్ ఆధ్వర్యంలో4 ఇంక్లైన్ పంచాయతీ కార్యదర్శి నర్మదకు సోమవారం వినతి పత్రం అందజేశారు. గ్రామాల్లో ప్రధానంగా నెలకొన్న సమస్యలతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలని పరిష్కరించాలని బానోత్ రాము నాయక్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి మంజూరు చేయాలని, సైడు కాలవలో చెత్తా చెదారం పిచ్చిమొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగె మంచినీటి బావులు నీటి నిల్వ ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, వీదిలైట్లు వెంటనే వేయించాలని, ఇండ్లలో చెత్తను ప్రతి రోజు సేకరించి డంపుయార్డుకు తరలించాలని డిమాండ్ చేశారు.

దోమల నివారణకు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని, పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామాలలో పేరుకు పోయిన అనేక సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక పాలనను గాలికి వదిలేసిందని వ్యాఖ్యానించారు. అబద్దాలతో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటూ టైం పాస్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఆయన ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో నున్నవత్ వస్య, నున్నవత్ తార, నున్నావత్ వెంకటేష్, భుక్య ధనరాజ బానోత్ నందు, బానోత్ పందు, సురేష్, రామంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల ఆధ్వర్యంలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ

చేవెళ్ల... జూన్ 23(వాయిస్ టుడే)శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో క్షేత్రస్థాయిలో రైతులకు మద్దతుగా ఒక అభినందనీయం సేవా కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గండిపేట్‌కు చెందిన రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో వర్షాకాలం వరి సాగు కోసం అవసరమైన నాణ్యమైన వరి విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై ఈ సహాయాన్ని హర్షపూర్వకంగా స్వీకరించారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థుల్లో సహానుభూతి, సామాజిక బాధ్యత పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పొడవు శ్రీనివాస్ తెలిపారు. ఈవిధంగా విద్యార్థులకు రైతుల కష్టాలు, పండించే ప్రక్రియపై అవగాహన కలిగితే భవిష్యత్తులో వారు వ్యవసాయం పట్ల గౌరవం కలిగి ఉంటారు అని అన్నారు. రాక్ వెల్ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, "రైతు దేశానికి వెన్నుముక, రైతులు పండించకపోతే ఆహారం ఉండదు. కేవలం విత్తనాలే కాదు, భవిష్యత్తులో మరిన్ని విధాలుగా మద్దతుగా ఉండేందుకు మేము సిద్ధంగా ఉన్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సమాజపట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కలిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ తేజ, అనిల్ కుమార్, వినాయక్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా "ఒలంపిక్ డే" రన్

### డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్

### పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని కలెక్టర్ జితేష్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 23: ఒలంపిక్ డే రన్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డివైస్ ఓ పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ ఒలంపిక్ డే రన్ కు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష, టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు పాల్గొని ఒలంపిక్ జ్యోతిని వెలిగించి ఒలంపిక్ డే రన్ ను ప్రారంభించారు. ఒలంపిక్ రన్ రైల్వే స్టేషన్ దగ్గర ప్రారంభమై బస్టాండ్ అమరవీరుల స్తూపం వద్దనుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ప్రకాశం స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ ఈ ఒలంపిక్ డే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన తెలియజేస్తూ, క్రీడలు నిత్యం ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, శారీర దారుఢ్యం తో పాటు, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని అన్నారు. అలాగే క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో నిలిచి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. ఈ ఒక్క రన్ లో ఉత్సాహంగా పలు క్రీడా సంఘాల కార్యదర్శులు, పీఈటీ, పీడీ లు కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారంలో న్యాయవాదుల సహకారం అవసరం

### నూతన న్యాయమూర్తి ఆయేషా సరీన



పెండింగ్ కేసుల పరిష్కారంలో, తన విధుల నిర్వహణలో న్యాయవాదుల సహకారాన్ని కోరుతున్నానని అందుకు న్యాయవాదులు సహకరించాలని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి ఆయేషా సరీన అన్నారు. సోమవారం స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడారు. తనకు న్యాయమూర్తిగా హుజూర్ నగర్ రెండవ స్థానమని ఇక్కడి బార్ అసోసియేషన్ గురించి తన పూర్వ న్యాయమూర్తుల నుండి తెలుసుకున్నానని వారు బార్ అసోసియేషన్ గురించి మంచిగా చెప్పారు అన్నారు. తన పూర్వ న్యాయమూర్తులకు ఇచ్చిన సహకారాన్ని తనకు అందిస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. తన నుంచి గాని తన సిబ్బంది నుంచి గాని ఏదైనా ఇబ్బంది కలిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో తన వంతు ప్రయత్నం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తనకు పూర్తిగా సహకరిస్తున్నందుకు న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే సహకారాన్ని తన తోటి న్యాయమూర్తికి కూడా అందించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సామల రామిరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారంలో, విధుల నిర్వహణలో న్యాయమూర్తులకు తమ న్యాయవాదులు పూర్తిగా సహకరిస్తారని న్యాయమూర్తులకు హామీ ఇచ్చారు. న్యాయవాదుల నుండి ఏదైనా సమస్యలు ఏర్పడితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన న్యాయమూర్తులను కోరారు. ఈ సందర్భంగా ఇరువురు న్యాయమూర్తులను బార్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువా, బొకే, పూలమాల లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, మహిళా న్యాయవాదులు రేణుకా దేవి, తెప్పని శ్రీలక్ష్మి, మంత్రి ప్రగడ దీపిక, జుట్టుకొండ సంధ్య, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఏజీపీలు, అడిషనల్ పీ పీలు తదితరులు పాల్గొన్నారు.



## జూలై 09న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్

హుజూర్ నగర్ జూన్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఐఎన్టియుసి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో దేశంలో అన్ని ట్రేడ్ యూనియన్లు కలసి పాల్గొనున్నాయని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కొమ్ముకాస్తుందన్నారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఐ ఎన్ టి యు సి ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కేంద్రం లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఐ ఎన్ టి యూ సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి అధ్యక్షతన కేంద్రం లోని ట్రేడ్ యూనియన్లు కలిసి సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు.. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీర్ మల్లిఖార్జున్.. ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలక్రిష్ణ.. ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య..మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి.. పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్..జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము.. రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ సలిగంటి జానయ్య. జిల్లా నాయకులు కత్తుల రవీందర్.. ఫ్రూట్ మర్చంట్ యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్.. నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కల్లు గీత కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షులు పాలకూరి లాలు గౌడ్ చప్పిడి సావిత్రి.. మండల మహిళా అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ.. పాలకిడు మండల అధ్యక్షులు శ్రీను యాదవ్.. లైట్ మోటార్స్ యూనియన్ అధ్యక్షులు ఏదుల నరసింహారావు.. షేక్ ముస్తాఫా.. శ్రీను.తదితరులు పాల్గొన్నారు



## ప్రజల ప్రాణాలతో చెలగాటాలు వద్దు

### - మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

హుజురాబాద్ జూన్ 23 (వాయిస్ టుడే): సిర్సపల్లి శివారులో ప్రభుత్వం చేపట్టబోతున్న డంపింగ్ యార్డ్ మరియు విద్యుత్ ఉత్పత్తి కర్మగారమును నిర్మించ తలపెట్టిన సందర్భమున సిరిసపల్లి తో పాటు చుట్టూ ఉన్న పది గ్రామాల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది, శ్వాసకోశ వ్యాధుల బారున పడే అవకాశం ఉంటుంది, అనేక రకమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి మన రైతుల వ్యవసాయ భూములు పంటలు పండించుకునే పరిస్థితులను కోల్పోతాము భూసారం దెబ్బ తింటుంది కావున అట్టి నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతిపత్రం అందజేశారు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్. కలెక్టర్ కూడా ఈ విషయం పై సానుకూలంగా స్పందించారు అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండారెడ్డి, హుజురాబాద్ మండల వైస్ ఎంపీపీ బండి రమేష్, బిజెపి రాష్ట్ర నాయకులు సింగిరాల రామరాజు మరియు పోతిరెడ్డి పేట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నోజు రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎడ్ల బిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## 2,76,787 మంది రైతుల ఖాతాలలో రూ. 327.39 కోట్ల రైతు భరోసా నిధులు జమ

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....



సూర్యాపేట ,జూన్23 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 2,91,292 గాను 2,76, 787 మంది రైతుల ఖాతాలలో రూ. 327.39 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ తేజస్ ఒక ప్రకటన లో తెలిపారు.

## "రైతు ప్రభుత్వం అని నిరూపించుకొంటేనే స్థానిక ఎన్నికల్లో మద్దతు"



కోదాడ, జూన్ 23(వాయిస్ టుడే ప్రతినిధి.) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయాల్లో అనేక వాగ్దానాలు చేసి పబ్బం గడుపుకొని ఆపై రైతాంగానికి అన్యాయం చేయడం పరిపాటిగా మారిందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎకరానికి పదిహేను వేలు చొప్పున రైతు భరోసా ఇస్తామన్న వాగ్దానాన్ని ఎన్నికల్లో గెలిచి పబ్బం గడుపుకొన్న అనంతరం పన్నెండు వేలకు కుదించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో లబ్ధి పొందేందుకు ఎకరానికి ఐదు వేల చొప్పున అరకొరగా కొంతమంది రైతులకే రైతు భరోసా ఇచ్చిందని ఆరోపించారు. త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలనే దురుద్దేశ్యంతోనే ఇప్పుడు రైతు భరోసా ఇవ్వడం మొదలు పెట్టిందని చెప్పారు. నిజంగా కాంగ్రెస్ పార్టీది రైతు ప్రభుత్వమే ఐతే గతంలో ఇవ్వకుండా బాకీ పడ్డ రైతు భరోసా పందొమ్మిది వేల రూపాయలను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేసి నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నా పేరు మీద ఉన్న కేవలం ఎకరం పదిహేడు కుంటల భూమికి సైతం ఇంతవరకు ఒక్కపైసా రైతు భరోసా జమ కాలేదని, రైతు రుణ మాఫీ కాలేదని తెలిపారు. తనకే కాదని తనకులా అన్యాయం జరిగిన రైతులు లక్షల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పూర్తిగా చెల్లించి తమది రైతు ప్రభుత్వం అని నిరూపించుకుంటేనే లేనిపక్షంలో ఏరు దాటాక తెప్పను తగలేసే రీతిలో వ్యవహారిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర రైతాంగం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నదని హెచ్చరించారు.




## భూసార పరీక్ష కోసం మట్టి నమూనాల సేకరణ

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-23 వాయిస్ టుడే: జాతీయ సహజ వ్యవసాయం మిషన్ లో భాగంగా ఎంపికైన మియాపూర్ గ్రామంలో నూట ఇరవై ఐదు మంది రైతుల పంట పొలాల్లో భూసార పరీక్షల కోసం మట్టి నమూనాల సేకరించి మట్టిని ఫలితాల కోసం భూసార పరీక్ష కేంద్రానికి పంపనున్నట్లు ,నాణ్యమైన పంటల దిగుబడి కి మట్టి పరీక్షలు తప్పనిసరి అని వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ రైతుల భూములలో మట్టి నమూనాలు సేకరించడం జరిగింది.భూ ఆరోగ్యం ఏ పంట సాగుచేయాలి ఎరువులు ఎంతమేర వాడాలో తెలుసుకోవాలంటే రైతులు విధిగా మట్టి పరీక్షలు చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..